అమెరికా తెలుగు సంఘం, అమృత్ కిరణ్ సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

# మబ్బు

-ఎన్.కె. నాగేశ్వరరావు

ఆకాశం మబ్బు పట్టి ఉంది.

వరి నూర్పిళ్ళు పూర్తయిపోయాయేమో, కూలీ జనమంతా రానున్న మరో పంటరోజులకోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.

సాయంకాలం నాలుగు గంటలవుతోంది.

ఆ ఊళ్ళో ఉన్నది ఒక్కటే టీకొట్టు.



అది సూర్జాన్‌ది. అతన్నెవరూ అతని స్వంతపేరుతో పిలవరు. సూర్రావు అనే పిలుస్తారు. ఆ ఊళ్ళోని రెండొందల గడపకూ అతడు సూర్రావుగానే స్థిరపడిపోయాడు.

ఊరుచిన్నదే అయినా, ఊళ్ళో హిందువులతోపాటు ముస్లింలూ ఉన్నారు. హిందువుల్లోనే కొందరు క్రిష్టియన్ మతం తీసుకుని, చర్చికట్టుకున్నారు.

అంతా రెక్కాడితేగానీ డొక్కాడని మనుషులే!

ఏదో ఒక సమయంలో సూర్రావు టీకొట్టులో కూర్చొని లోకం సంగతులు మాట్లాడుకోవడం వాళ్ళలో కొందరికి దినకృత్యాల్లో భాగమైపోయింది.

ఆ టీకొట్టులో సూర్జాన్ ప్రక్కనే ఉన్న పట్టణం నుంచి తెప్పించే దినపత్రిక అక్కడ కూర్చొనేందుకు వచ్చే వాళ్ళకు పెద్ద కాలక్షేపం. అతను చేసిచ్చే వేడి వేడి టీ త్రాగుతూ, అంతో, ఇంతో చదువునేర్చిన వాళ్ళు ఆదినపత్రికలో వార్తల్ని పెద్దగా చదువుతూంటే, ప్రక్కనే కూర్చున్న వారంతా ఆశక్తిగా వింటూ ఉంటారు.

ప్రస్తుతం అదే కార్యక్రమం అక్కడ సాగుతోంది.

పత్రికలోని మొదటిపేజీలో ఉన్న వార్తని చదవ సాగాడు రాములు.

అతను ఆ ఊళ్ళో ఈ మధ్యనే విద్యాకేంద్రం ఒకటి రావడంతో అక్కడ ఎప్పుడో మరిచిపోయిన చదువుని, తిరిగి కొనసాగించి నేర్చుకున్నాడు.

అతనిలో పట్టుదల కారణంగా పేపరు చదివి, అర్థం చేసుకునే స్థాయికి ఎదిగాడు.

టీకొట్టులో సూర్రావు కాక, నలుగురు కూర్చున్నారు. రాములు పేపరు చదువుతూంటే అందరూ ఆసక్తిగా ఆ వార్తావిశేషాన్ని గమనిస్తున్నారు.

"నిన్న శుక్రవారం రాజధానిలో జరిగిన మతఘర్షణల్లో నలుగురు వ్యక్తులు మృతి చెందారు. వీరిలో ఇద్దరు హిందువులు కాగా, మిగిలిన ఇద్దరూ ముస్లిం మతస్థులు. వీరంతా కార్మికులేనని తెలిసింది."

"ఏ పాపం చేశారని వాళ్ళనలా కత్తిపోట్లతో పొట్టన పెట్టుకున్నారు?" బాధగా అన్నాడు సూరీడు. 'ఏటన్నా ఈ దారుణం' అన్నట్టు రాముణ్ణి చూస్తూ.

"అ... ఇందులో పాపం, పున్నెం ఎక్కడుంది? అక్కడ ప్రతి సంవత్సరం ఇలా జరగడం మామూలే." తీసిపారేయాల్సిన విషయంలా తేలిగ్గా చెప్పాడు చలం.

"ఏంట్రా మామూలే అంటున్నావు? అసలిదంతా మనోళ్ళ తప్పురా! మనదేశంలో మనోళ్ళు ఉండాలి. పాకిస్తాన్, బాంగ్లాదేశ్‌లలో ముస్లిమోళ్ళు ఉండాలి. అళ్ళక్కడ ఉండకుంకా ఇక్కడుండిపోబట్టే గొడవలూ... ఈ చావులూ..."

తానేదో చాలా గొప్ప విషయాన్నీ కనుగొన్నట్లు అందరివంకా చూస్తూ చెప్పాడు వెంకటేశుడు.

అతని మాటలకు బడ్డీలో కూర్చున్నవారంతా సూర్రావు వంక చూశారు.

అతని ముఖంలో ఏభావమూలేదు. రాములికి మాత్రం వెంకటేశులు వ్యాఖ్యానం బాధ కలిగించింది.

"సూర్రాను హిందువుల్లో తానూ ఒకడిగా కలిసిపోయినా, ముస్లిం అయినందున వెంకటేశులు మాటలుకు అతను బయటకు తేలకపోయినా, మనసులో ఎంత నొచ్చుకుంటున్నాడో" అనుకున్నాడు.

"తెలిసో తెలికో మావాడు అన్ని మాటలకు నువ్వేమీ అనుకోకు సూర్రావూ!" అన్నాడు రాములు.

సూర్రావు మాట్లాడలేదుగానీ, వెంకటేశులు మాత్రం అందుకున్నాడు.

"నాకు తెలిక పోవడమేమిటి? అంతా తెలిసే మాట్లాడుతున్నాను. అసలు ఈ మతం గొడవలు జరగడానికి కారణం ఏమిటనుకుంటున్నారు. పరాయిమతం వాళ్ళు మన దేశంలో ఉండడంవల్లనే! అసలు ఎక్కడవాళ్ళు అక్కడుండేట్లు చేస్తే ఏ గొడవలూ ఉండవు..."

## "అమెరికా తెలుగు సంఘం - అమృతకిరణ్" సంయుక్తంగా నిర్వహించిన సంక్రాంతి కథలపోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన 'మబ్బు' కథా రచయిత ఎన్.కె. నాగేశ్వరరావు పరిచయం



నా పూర్తిపేరు నమ్మి కనుక నాగేశ్వరరావు. సుమారు పద్నాలుగు కలంపేర్లతో (అసలు పేరుతో సహా) కథ, కవిత, వ్యాసాలు, నవలలు, రేడియో నాటికలు, టీ.వీ. సింగిల్ ఎపిసోళ్ళు రాస్తున్నాను. దాదాపు అన్ని పత్రికలలో వందలాది రచనలు ప్రచురితమయ్యాయి. ముఖ్యంగా నా అన్నయ్యలు సినీ పాటల రచయిత శ్రీ రసరాజు, ప్రముఖ నవలా రచయిత శ్రీ పి. చంద్రశేఖర్ అజాద్, ప్రముఖ కథారచయితలు శ్రీ కొరుకొండ సత్యానంద్, శ్రీ 'శ్రీకంఠ స్ఫూర్తి'ల ప్రోత్సాహంతో సాహితీరంగంలో నా 'స్థానం' కోసం శ్రమిస్తున్నాను.

కథలకూ, కవితలకూ బహుమతులను అందుకోవడం కొత్తకాకపోయినా 'అమెరికా తెలుగుసంఘం - అమృతకిరణ్' సంయుక్తంగా నిర్వహించిన ఈ పోటీలో అన్నయ్యలు శ్రీ అజాద్, శ్రీ సత్యానంద్‌లతో కలసి బహుమతి పొందడమే కొండంత ఆనందంగా ఉంది.

ఈ సందర్భంగా 'అమృతకిరణ్' సంపాదకుల వారికి కృతజ్ఞతలు. సామాజిక ప్రయోజనమే సాహిత్య లక్ష్యం అని నమ్మి రాస్తోన్న నేను చిన్న ఎలిమెంటరీ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుణ్ణి. మూడుపదుల వయస్సుతోపాటు, ఇద్దరు పిల్లల తండ్రినికూడా. శ్రీమతి ఉమాపార్వతి సహకారం నాకు అపారం. ఆమె జర్నలిస్టు. అందరికీ శుభాకాంక్షలు.

-యన్.కె. నాగేశ్వరరావు, టీచర్ & రైటర్, శ్రీ సాయిబాబా గుడివద్ద, పెనుగొండ - 534 320, (ప.గో.జిల్లా)

వెంకటేశులు మొండిగా వాదిస్తున్నాడు. అతనిది చిన్నప్పట్నుంచీ అదేతీరు. తాను పట్టిన కుందేటికి మూడేకాళ్ళంటాడు.

"సూర్రావూ! మా నాలుగుటీలకి మూడ్రూపాయలూ నా ఖాతాలో రాసుకో. ఏమర్రా పైన చూస్తుంటే వర్షం వచ్చేట్టుంది. ఇహ ఇళ్ళకి కదుల్దామా!" అన్నాడు రాములు బయటకు నడుస్తూ.

సూరీడు, చలం అతన్ని అనుసరించారు. రెండు క్షణాలు ఆగి, వాళ్ళవెనకే కదిలాడు వెంకటేశులు కూడా.

★ ★ ★

ఈ విషయం జరిగిన కొద్ది రోజులు తర్వాత, ప్రతి రోజూలాగే సూర్రావు టీ కొట్టులో కూర్చున్నారు ఆ నలుగురూ.

వాళ్ళు కూర్చొని టీకిఆర్డర్ ఇచ్చేంతలో అందరూ గ్రామ పెద్దగా భావించే సీతయ్యగారూ, ఆ ఊరి స్కూలు మాస్టారు రాజారావుగారు టీ కొట్టులోకి వచ్చారు.

అప్పుడు ఉదయం ఎనిమిది గంటలవుతోంది.

అంతలో రిక్షాపై అటువైపే ఊళ్ళోకి వస్తోన్నతన్ని చూసి ఉలిక్కి పడ్డాడు వెంకటేశులు.


"ఏరా రాంబాబూ... పై దేశం వెళ్ళి నెలైనా కాకుండా అప్పుడే వచ్చేసావట్రా?..." టీకొట్టులోంచి బయటకు వచ్చి ఆదుర్దాగా అడిగాడు.

రిక్షా ఆగిపోయింది.

రిక్షాలోంచి దిగిన రాంబాబు అన్న వెంకటేశుల్ని చూసి బావురుమన్నాడు.

"సంగతేమిటో చెప్పురా? నిన్ను ఆదేశం తీసుకెళ్ళినోడు మోసం గానీ చేశాడా?" తమ్ముణ్ణి ఆ స్థితిలో చూసి బేజారెత్తిపోతున్నాడు అతను.

"ఏం చెప్పమంటావన్నయ్యా! ఏవో నాలుగు డబ్బులు సంపాదిద్దామని, ఇక్కడ వేలకువేలు అప్పచేసి అక్కడకు వెళ్ళానా?... ఇలా నేను వెళ్ళా[illegible] మనదేశంలో గొడవలు




ఉప్పల శ్రీనివాస్, కేరాఫ్.బోసు, కొత్తపల్లి (గ్రామం), మాక్లూర్ (మం), నిజామాబాద్ (జిల్లా).

ంగి, వాళ్ళ మతస్థుల్ని మన మతంవాళ్ళు చంపుతున్నారని, ిన మతంవాళ్ళని వెళ్ళగొట్టడం మొదటుపెట్టారు. ిసేదేమీలేక అందరితోపాటే నేనూ వెనక్కొచ్చాను."

చెబుతున్నాడు రాంబాబు.

పైదేశం వెళ్ళిన రాంబాబు నెలతిరక్కుండానే వెనక్కి ొచ్చేశాడన్న సంగతి ఆ గ్రామంలో క్షణాల్లోనే తెలిసి ాళ్ళచుట్టూ చాలామంది పోగైయ్యారు.

"ఇదేమి అన్యాయంరా! ఒకటారెండా ఇరవైవేల ూపాయలదాకా ఖర్చుపెట్టించి, అంతకు నాలుగింతలు ంపాదించుకువస్తారని వెళ్ళావే... నిన్ను 'పైసా' కూడా ంపాదినివ్వకుండా వాళ్ళు వెళ్ళగొడతారా? అసలది శమా?... వల్లకాడా?!" ఉద్వేగంగా ఊగిపోతున్నాడు ంకటేశులు.

రాంబాబు మాట్లాడలేదుకానీ, రాములు కలుగజేసు ున్నాడు.

"బాగుందిరా వెంకటేశులూ! తనదాకా వస్తేగాననీ ిలీదని పెద్దలంటుంటారు ఇందుకేనేమో... మొన్నెప్పుడో ివో గొడవలు జరిగిఎక్కడో మనమతం వాళ్ళు ఇద్దరు ినిపోయినందుకే, వేరే మతం వాళ్ళు ఈ దేశంలో ిన్నందువల్లనే గొడవలు వస్తున్నాయని, వాళ్ళని ారదేశానికి పంపేయాలని అన్నానా?!... మరి పరాయి ేశంవాళ్ళు మటుకు మనపట్ల అలా అనుకోవడంలోనూ, ి రకంగానే ప్రవర్తించడంలో తప్పేముంది చెప్పు?"

వెంకటేశులు ముఖంలో రంగులు మారుతున్నాయి.

"నువ్వు ఆరోజు ఎంత మూర్ఖంగా వాదించావో గుర్తుకు ెచ్చుకో! సూర్రావు ఒక్కమాటకూడా అన్లేదు. ఎంతో ిబ్బరంగా ఉన్నాడు. నీ తమ్ముడు కేవలం నెలరోజులే ిదేశంలో ఉన్నాడు. నీ తమ్ముణ్ణి వెళ్ళగొట్టినందుకి ోపంతో చిందులు తొక్కుతున్నావుకదా! మరి కొన్నివందల ంవత్సరాలుగా మనదేశంలో విడదీయలేనంతగా ిలిసిపోయిన సోదర మతస్థులను... ఆ రోజు వాళ్ళదేశాలకు ంపించాలని తీర్మానించావు. అదెంతవరకూ న్యాయమో ెప్పగలవా ఇప్పుడు..."

బాగావేడి ఎక్కినప్పుడే ఇనుమైనా, మనిషైనా ొంగుతారన్న సంగతి రాములికి తెలుసు.

అతనలా నిలదీసినట్లు ప్రశ్నిస్తే వెంకటేశులకు ఏ ిమాధానం చెప్పాలో తెలీడంలేదు.

"ఇదిగోచూడు వెంకటేశులూ! మనదేశం సర్వ మతాలకూ నిలయం. భిన్నత్వంలో ఏకత్వం సాధించిన దేశంగా ప్రపంచదేశాల్లో గుర్తింపు ఉన్నదేశం హిందు వులూ, ముస్లింలూ, క్రిష్టియన్లూ ఇంకా అనేక మతాలవాళ్ళు ఉన్నా అందరూ అన్ని మతాలను గౌరవిస్తూ ఇక్కడ బ్రతుకుతున్నారు ఎక్కడివాళ్ళు అక్కడే ఉండాలనంటే ఈ ఊళ్ళో పండిన ధాన్యాన్ని ప్రక్క ఊళ్ళో అమ్మగలరా రైతులు? అతంతెందుకు.. మనం తింటున్న తిండిలో అవసరమైన పదార్థాలన్నీ ఇతర చోట్ల నుండి మనదేశం దిగుమతి చేసుకున్నవే..."

వెంకటేశులు ప్రవర్తనపట్ల ఇంతకుముందే విషయం తెలనుకున్న రాజారావు మాష్టారు కల్పించుకొని మాట్లాడుతున్నారు. ఆయన చెబుతున్న మాటలని అక్కడివాళ్ళంతా మంత్రముగ్ధులై వింటున్నారు.

"ఈ సూరాజ్‌ని చూడు! ముస్లింమతస్థుడే అయినా సూర్రావుగా మనలో ఒకడయిపోయాడు. ఇతన్ని పరాయిమతం వాడని మనం ఎప్పుడైనా చిన్నచూపు చూశామా? పోనీ, అతనికి మనం పరాయి మనస్థులంకదా అని మనల్ని అతను తక్కువచేసి మాట్లాడాడా?... లేదే...

ఇదే దృష్టి అందరూ అన్నింటాపాటిస్తే ఈ మతాలూ, కులాలూ, గొడవలూ అనేవే ఉండవు. ఇది వెంకటేశులు ఒక్కడికే చెప్పడం కాదు. అందరికీని."

"బాగా చెప్పారు మాష్టారు! మనం దేశం కోసం గాంధీ, నెహ్రూ నేతాజీలతో పాటు ఎందరో పరాయి మతాల వాళ్ళు కూడా స్వాతంత్ర్యోద్యమంకోసం పోరాటం చేసి, గొప్పదేశభక్తులుగా నిలిచిపోయారు.

వాళ్ళు అన్యమతస్థులని మనం ఇప్పుడు చరిత్రలోంచి వాళ్ళపేర్లు తొలగించమంటే ఎంత అన్యాయమో... ఇదీ అంతే!" అంటూ గ్రామపెద్ద సీతయ్యగారు అభినందించేరు మాష్టారుగారిని.

వెంకటేశులకు కళ్ళలో నీళ్ళొకటే తక్కువ.

"నన్ను మీరంతా క్షమించాలి. ముఖ్యంగా సూర్రావు. ఏమీ తెలును కోకుండా... అన్నీ నాకే తెలుసునన్నట్లు ప్రవర్తించానప్పుడు! అదితప్పని ఇప్పుడే నాకుతెల్సింది." అన్నాడతను.


"చాలా త్వరగానే గ్రహించావన్నయ్యా! తప్పు అందరూ చేస్తారు. కానీ చేసింది తప్పని తెలిసాక, దానిని ఒప్పుకోవడం లోనే గొప్పతనముంటుంది. ఇప్పుడు నీకోనిజం చెప్పాలి. నేను వెళ్ళిన దేశంవాళ్ళు వెళ్ళగొడితే నేనిక్కడకు రాలేదు. ఇప్పుడక్కడ యుద్ధం జరుగుతోంది. పరిస్థితులు చక్కబడ్డాక రమ్మని చెప్పారు. నేనక్కడ్నుంచి వచ్చేసే ముందు రాములు మామూలుగా క్షేమసమాచారాలు తెలుపుతూ రాసిన ఉత్తరంలో ఇక్కడ నీ ప్రవర్తన పట్ల బాధపడ్డం చూశాను. పరాయి మతస్థులపట్ల నీ అభిప్రాయం తప్పని చెప్పి, నీలో మార్పు కలిగించడానికే నా అంతటనేను ఇలా నాటకం ఆడవలసి వచ్చింది. ఏదిఏమైనా...నీలో కలిగిన ఈ మార్పుకి కొండంత ఆనందంగా ఉంది."

హాయిగా నవ్వుతూ వివరించాడు రాంబాబు.

ఇప్పుడు... వెంకటేశుల్లో మబ్బుతెర తొలగి, అతనిముఖం ప్రశాంతంగా వెలిగిపోతోంది!

ఎన్.కె. నాగేశ్వరరావు
శ్రీసాయిబాబా గుడివద్ద,
పెనుగొండ, (ప.గో. జిల్లా)





• సరోజ, 12-10-411/5, అసీపురం, సికింద్రాబాద్ - 61